


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 04 అక్టోబర్ 2025

పేజీలు - 08


# నేడు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం!



ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అందించే మరో కొత్త పథకానికి శ్రీకారం

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వైఎస్ఆర్ కడప జిల్లాలో 11,456 మందికి మొత్తం రూ. 17.18 కోట్ల లబ్ది

**కడప ప్రతినిధి, - మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా రాష్ట్ర .. వార్త 2వ పేజీలో

# ఎందుకీ డ్రామా!



కొంత మంది పోలీస్ అధికారుల ఓవర్‌యాక్షన్?

మాజీ డిప్యూటీ సీఎం పీఏ ఖాజా అరెస్టు

బెయిల్ మంజూరు.. 41ఏ కింద నోటీసులు జారీ

వివాదస్పదమవుతున్న అధికారుల తీరు..

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

కడప జిల్లాలో కొంత మంది పోలీస్ అధికారుల వ్యవహారతీరు వివాదస్పదంగా మారుతోంది. ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించాలన్న యావతో ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. నియమనిబంధనలు.. ఉన్నతాధికారుల ఆదేశాలను.. సూచనలను ఏమాత్రం పాటించడం లేదు. ఫలితంగా ప్రజల దృష్టిలో చులకనగా మారుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పేరుతో కడప పోలీసులు ఆడుతున్న డ్రామా రక్తికట్టిస్తోంది. ఒకే కేసులో రెండు రకాలుగా వ్యవహరించడం.. ఓవర్‌యాక్షన్ చేయడం సంచలనంగా మారింది. గత వారం రోజులుగా సాగుతున్న ఈ వ్యవహారం పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డిపై ఇటీవల సోషల్ మీడియాలో కొన్ని వివాదాస్పద వీడియోలు చక్కర్లు కొట్టాయి. గత కొద్ది మాసాల క్రితం టీడీపీకే చెందిన కొంత మంది మహిళా నేతలు ఎమ్మెల్యేపై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అప్పట్లోనే పార్టీ అధిష్టానం ఆ వ్యాఖ్యలు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. అయితే ఇటీవల కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా వీటిని తిరిగి షేర్ చేశారు. దీంతో ఎమ్మెల్యే భర్త, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి బాధ్యులైన ఇరువురిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి 41ఏ నోటీసులు ఇచ్చి పంపినట్లు పోలీస్ అధికారులే ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇదే కేసులో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఆయన సోదరుడు అహ్మద్‌బాషా, అంజాద్ పీఏ ఖాజా పాత్ర కూడా మిగతా 2పేజీలో

# జీఎస్టీ తగ్గింపుతో... రైతులకు లబ్ధి

జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ


2లో

# ప్రొద్దుటూరులో ఘనంగా అమ్మవార్ల శమీ దర్శనం

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించే పసిడిపురి ప్రొద్దుటూరులో విజయ దశమి పర్వదినం సందర్భంగా గురువారం సాయంత్రం శమీదర్శన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విజయానికి, సకలశుభాలకు, సిరిసంపదలకు చిహ్నామైన శమీ వృక్షాన్ని విజయదశమి రోజు దర్శించి పూజలు నిర్వహిస్తే శుభప్రదమని దశమినాడు ఈ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వాసవిమాత అమ్మవారి ఉత్సవమూర్తిని కన్నులవిందుగా పట్టువస్త్రాలతో, పూలతో, పుత్తడి ఆభరణాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చి కొర్రపాడురోడ్డులోని శ్రీ వాసవీ శమీవృక్ష మండపంలో శమీదర్శన మహోత్సవం చేయించారు. శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవాలయం, రాజరాజేశ్వరి ఆలయం, ఆగస్త్యేశ్వరాలయం, ఆత్మా రామ స్వామి, సత్య నారాయణ స్వామి, విజయ నగరంవీధిలోని చౌడేశ్వరీదేవి, పెద్దమ్మతల్లి తదితర ఆలయాల వారు కొర్రపాడు రోడ్డు మిల్లులోని ..వార్త 2వ పేజీలో

# దసరా ఉత్సవాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ


7లో

# మైలవరంకు రూ.3.19 కోట్లు మంజూరు



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** జిల్లాలోని మైలవరం రిజర్వాయర్ మరమ్మతు పనులకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.3.19 కోట్లు మంజూరు చేస్తున్నట్లు శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కడప జిల్లాలోని మైలవరం ఆనకట్టకు అవసరమైన ప్లేట్లు, యాంగిల్స్, హై టెన్షన్ బోల్టులు, నట్లలతో రేడియల్ క్రెస్ట్ గేట్లను బలోపేతం చేసే పనికి పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. రూ.3,19,48,000 అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. 2021 నవంబరులో వచ్చిన భారీ ఇన్ ఫ్లో మూలంగా ఇవి అన్ని డ్యామేజీ అయితే గత ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో రిజర్వాయర్ మరమ్మతు పనులకు అవకాశం కలిగింది.

# ఎందుకీ డ్రామా!

(మొదటి పేజీ తరువాయి)

ఉందని వారిని కూడా ముద్దాయిలుగా చేరుస్తూ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇది తీవ్ర వివాదస్పదంగా ఉండటంతో జిల్లా పోలీస్ ఉన్నతాధికారి పరిశీలించి కేసులో అనవసరమైన వారిని చేర్చడం మంచిది కాదని సూచిస్తూ మందలించినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఒక సర్కిల్ స్థాయి అధికారిని బదిలీ చేయడం జరిగింది. ఈ బదిలీ కాస్త రాజకీయ రంగు పలుముకోవడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఒత్తిడితో బదిలీ రద్దయింది. దీంతో ఈ కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా ఇదే కేసుకు సంబంధించి కొంత మంది పోలీస్ అధికారుల వ్యవహారతీరు విమర్శలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యేపై గత వీడియోలు అంజాద్ భాషా పీఏ ఖాజా తాజాగా షేర్ చేశాడంటూ ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉన్న ఆయనను పోలీసులు హుటాహుటిన అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక బృందం హైదరాబాద్‌కు వెళ్ళి ఆయనను గురువారం కడపకు తీసుకురావడం జరిగింది. ఆయనను నగర శివార్లలోని పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలో విచారించి తరువాత ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఖాజా విషయంలో పోలీసులు నడిపిన డ్రామా రక్తికట్టించలేక పోయింది. మధ్యాహ్న ప్రాంతంలో ఖాజా ఆరెస్టును మీడియాకు చూపారు. మాజీ డీసీఎం అంజాద్ బాషా, ఆయన సోదరుడు అహ్మద్‌బాషాపై కూడా చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు గట్టిగా చెప్పారు. అయితే ఖాజాను అరెస్ట్ చేసిన కేసులో పోలీసులకు కడప కోర్టు షాకిచ్చింది. స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన కేసులో రిమాండ్ కోరతారా? అంటూ కడప మేజిస్ట్రేట్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వెంటనే 41ఏ నోటీసులు ఇచ్చి విడుదల చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై మొట్టికాయలు వేసినట్లయింది న్యాయస్థానం. దాంతో ఖాజాను విడుదల చేశారు పోలీసులు. వాస్తవానికి ఖాజాను అడ్డుపెట్టుకుని అంజాద్‌బాషా, ఆయన సోదరుడిపై చర్యలు తీసుకోవాలని కొంత మంది పోలీస్ అధికారులు ప్రయత్నించారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ కోర్టు తీర్పుతో వారు వెనుకడుగు వేశారు. ఇదే కేసులో టీడీపీకి చెందిన ఇరువురిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి నోటీసులు ఇచ్చిన పోలీసులు ఖాజా విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. ఒకే కేసులో రెండు విధాలుగా నడుచుకోవడం వివాదస్పదమవుతోంది. అది కాస్త భూంరాంగ్ అయినట్లు కనిపిస్తోంది. ఏదిఏమైనప్పటికీ ఇటువంటి చర్యలతో కొంత మంది అధికారుల తీరుతో పోలీస్ శాఖ ప్రజల్లో పలుచన అవుతోంది. దీన్ని ఆ శాఖ ఉన్నతాధికారులు గమనించాల్సి ఉంది.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది బాబుకు ఘన సన్మానం



మైదుకూరు మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది మరియు టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబును శుక్రవారం బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) ప్రెసిడెంట్ సోమేశుల శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఆయనను పలువురు న్యాయవాదులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దాసరి బాబుకు రాష్ట్రస్థాయిలో పదవి అలంకరించిన సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమేశుల శివప్రసాద్ ,ఆర్. శ్రీనివాసులు, కామనూరు శ్రీనివాసులు, ఆవుల వెంకటరమణ, మూలే నాగిరెడ్డి, కోనేటి శ్రీనివాసులు, బాల వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, జెకె చారి తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పునర్విభజన పై అభిప్రాయాలు స్వీకరిస్తాం

### మున్సిపల్ కమీషనర్ శేషఫణి



ఎర్రగుంట్ల మేనేజర్‌న్యూస్: స్థానిక పురపాలక పరిధిలో వార్డుల పునర్విభజనపై కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాలను స్వీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ శేషఫణి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతు వార్డుల పెంపు అంశంపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రూపొందించిన మ్యాప్ పై సభ్యులు ఇతరులు ఈనెల ఆరవ తేదీలోపు లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను సమర్పించాలని ఆయన కోరారు. ఈనెల 8వ తేదీన తాము జిల్లా కలెక్టర్ కు సమగ్ర నివేదికను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వర్ర చంద్రకళ, గైబునిసా కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ కౌన్సిలర్లు ఎరుకల రెడ్డి, పెన్నా రషీద్, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవి లతోపాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం!

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా అర్హులైన 2,90,669 మందికి రూ.436 కోట్లను ఖర్చు చేయనుంది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందిస్తోంది.కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో ఆయా గౌరవ శాసన మండలి సభ్యులు లేదా గౌరవ శాసనసభ్యులు ఆధ్వర్యంలో శనివారం (04-10-2025) నాడు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్వహించడం జరుగుతున్నది.

**వైఎస్ఆర్ కడప జిల్లాలో...**

వైఎస్ఆర్ కడప జిల్లాలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో కూడా ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నియోజకవర్గంలో 2835 మంది, కమలాపురం నియోజకవర్గంలో 1908 మంది, పులివెందుల నియోజకవర్గంలో 1296 మంది, బద్వేల్ నియోజకవర్గంలో 1268 మంది, మైదుకూరు నియోజకవర్గంలో 1254 మంది, జమ్మలమడుగు నియోజకవర్గంలో 1333 మంది, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1562 మందికి కలిపి మొత్తం జిల్లాలో 11,456 మంది లబ్ధిదారులకు గాను రూ.17,18,40,000 ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ కానుంది. ఆయా నియోజకవర్గాల్లో ఉత్సవ వాతావరణంలో జరిగే "ఆటో డ్రైవర్ సేవలో" ప్రారంభోత్సవ కార్యక్రమాలకు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉద్యోగులు, ప్రజలు పెద్దఎత్తున హాజరు కానున్నారు.

## సత్యం-అహింస మార్గం మనకు మార్గదర్శకం

### మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ ఆఫీస్ ప్రాంగణంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు ఘటించి, ఆయన ఆలోచనలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ -గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవామార్గం నేటికీ మనకు మార్గదర్శకం. సమాజంలో నిజాయితీ, నీతి, ప్రేమను పెంపొందించుకోవాలంటే ఆయన ఆలోచనలు అనుసరించాలి" అని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, ట్రెజరర్ భార్గవ్ సాయి,రమణాచారి,ఆదినారాయణ,కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకట లక్షుమ్మ ,సుమన్ బాబు,సురేష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపు

### రైతులకు అవగాహన సదస్సు




వల్లూరు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించినట్లు ప్రభుత్వం ప్రకటించడంతో, రైతాంగానికి గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, అదే సమయంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఇది బలమైన దిక్సూచి అవుతుందని మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, శుక్రవారం వల్లూరు మండల పరిధిలోని రైతు సేవా కేంద్రం ( ఆర్ ఎస్ కె) వద్ద వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు మరియు వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో రైతులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ డ్రోన్లు, పాల క్యాన్లు, ఆక్వాకల్చర్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్ వంటి పలు వ్యవసాయ పరికరాలపై గతంలో ఉన్న 12% జీఎస్టీ ప్రస్తుతం 5% కి తగ్గించబడినట్లు పేర్కొన్నారు, ఇది తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు అదేవిధంగా మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల రైతులు పరికరాలను తక్కువ ఖర్చుతో పొందగలగడం ద్వారా వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రత్న పుష్పమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి సుబ్బ నరసయ్య, గ్రామ వ్యవసాయ సహాయకుడు ప్రేమ్ కుమార్, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారి జ్ఞానేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రొద్దుటూరులో ఘనంగా అమ్మవార్ల శమీ దర్శనం



(మొదటి పేజీ తరువాయి)

శమీవృక్షం వద్ద దర్శనం చేశారు. కేరళ సింగారిమేళం, డిస్కోలైటింగ్, కళాకారుల నృత్య ప్రదర్శన, బాణసంచా పేలుళ్లు, విద్యుత్ ఆర్చీల వెలుగులు, మంగళ వాయిద్యాల సందడి శమీ దర్శనానికి ప్రత్యేక ఆకర్షణగా భక్తులు అమ్మవారి పాదాల చెంత శమీ వృక్ష పత్రాలను వేసి తమను కాపాడమని, సర్వశుభాలు అనుగ్రహించాలని వేడుకున్నారు. ఒకరికొకరు శమీవృక్షపత్రాలను ఇచ్చి శుభాలు కలగాలని కోరుకున్నారు. అన్ని ఆలయాల స్వామివారి, అమ్మవారి ఉత్సవ మూర్తులు శమీదర్శనం కోసం కొర్రపాడు రోడ్డుకు చేరడంతో ఆప్రాంతం భక్తసంద్రంగా మారింది. పాలిటెక్నిక్ కళాశాల నుంచి శివాలయం వరకు భక్తులతో కిటకిటలాడింది. నిలిచాయి.

## విజయదశమి సందర్భంగా విజయలక్ష్మి అలంకారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా చివరి రోజు గురువారం అమ్మవారిశాలలో, మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి వారి (అన్నా చెల్లెలు) ఆలయంలో, రుణ విమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో, రాజరాజేశ్వరీ దేవి సమేత రామ లింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విజయలక్ష్మి దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం ఆలయాలలో ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయలక్ష్మి దేవి అలంకారం నిర్వహించి లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం మినహా మిగిలిన ఆలయాల నుండి ఆలయ ఉత్సవ మూర్తులతో శమీ దర్శనం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లబ్ధి

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్: రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాల కొనుగోలులో జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో లబ్ధి జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమంపై కలెక్టరేట్ నుండి సెవెన్ రోడ్స్, మరియు ఆర్టీసీ బస్టాండ్ వరకు రైతులకు,ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుండి డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం వల్ల రైతులకు అవసరమయ్యే ట్రాక్టర్లు, డ్రిప్పు స్ప్రింకర్లు మీద ఐదు శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆటో డ్రైవర్స్ సేవలో కార్యక్రమం ప్రారంభం

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆటో డ్రైవర్ల కోసం చేపట్టిన "ఆటో డ్రైవర్స్ సేవలో" కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కమలాపురం నియోజకవర్గంలో కూడ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతోంది. కమలాపురం శాసనసభ్యులు కమలాపురం రైల్వే గేట్ సమీపంలో నేడు ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , నియోజకవర్గ ప్రత్యేక అధికారి, కమలాపురం శాసనసభ్యులు పాల్గొననున్నారు.సి.ఎస్.ఓ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె మండలం లోని ఆటో లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరడమైనది. ఎంపీడీవో లు సంక్షేమ విద్యా సహాయకుల సమన్వయంతో లబ్ధిదారులకు కార్యక్రమ సమాచారం చేరవేయాల్సిందిగా అధికారులు తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని మల్లేల గ్రామానికి చెందిన యువ రైతు దొడ్డి శ్రీనాథ్ (28) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో కుటుంబ భారాలు మోస్తూ కష్టపడి చదువు పూర్తిచేసుకున్నాడు. అయితే జీవనోపాధి కోసం వ్యవసాయం వైపు మొగ్గు చూపిన శ్రీనాథ్, సాగు చేయడానికి అప్పులు చేయాల్సి వచ్చింది. కాలానుగుణంగా పంటల ఖర్చులు పెరగడం, ఆశించిన దిగుబడి రాకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. తాను చేసిన రుణాలు ఎలా తీర్చాలో అర్థంకాక, తీవ్ర ఆవేదనకు లోనైన అతడు చివరికి విషద్రావణం సేవించి మృతి చెందాడు. ఈ దారుణ ఘటనతో మల్లేల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రీనాథ్ మరణం కుటుంబ సభ్యులను, గ్రామస్థులను కంటతడి పెట్టించింది. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, బాధిత కుటుంబాలకు చేయూతనివ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

## ఉద్యోగుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి- యుఈఈయు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కాంట్రాక్ట్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నేల ఐదవ తేదిఆదివారం బాలోత్సవ భవన్ 2 వ అంతస్థులో విజయవాడలో జరిగే విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ మీటింగ్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కడప జిల్లా స్ట్రగుల్ కమిటీ యుఈఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.నాయబ్ రసూల్ తెలిపారు. శుక్రవారం దువ్వూరు మండలం జిల్లెల్ల సబ్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులు వ్యవస్థను తీసుకొచ్చి ఇప్పటికీ 27 వేల మందికి పైగా కార్మికుల్ని రెగ్యులర్ చెయ్యకుండా రెగ్యులర్ ఉద్యోగికి ఇచ్చే జీతంలో 5వ వంతు ఇస్తూ వారి శ్రమ ని, హక్కులను దోచుకుంటున్నారు. దశాబ్దాలుగా పోరాడుతున్న విద్యుత్ యాజ మాన్యం, ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ఆ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఉద్యోగులకు కూడా వారికి రావాల్సిన డిఎలు ఇవ్వలేదు, పాత పెన్షన్ ఇవ్వాలని. జెఎల్ఎం2 లకు ఏపీఎస్ఇబి సర్వీసు రూల్సు వర్తింపచేసి వారికి న్యాయం చేయాలని. చాలా కాలం తరువాత విద్యుత్ సంస్థలో అన్ని సంఘాలు ఆందోళనా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ పోరాట కార్యక్రమాలను బలోపేతం చేయటానికి అన్ని విద్యుత్ సంఘాలు, కార్మికసంఘాలతో జరిగే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కడప జిల్లా.స్ట్రగుల్ కమిటీ యుఈఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.నాయబ్ రసూల్, కడప జిల్లా అధ్యక్షులు బి. ఎన్.నాగసుబ్బయ్య, మైదుకూరు డివిజన్ నాయకులు జి నరసింహులు, ఎస్ శివ, పి శివశంకర్, టి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ పునఃనిర్మాణానికి సహకారం

## స్వామి వారి సన్నిధిలో దాతకు సన్మానం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** త్రేతయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి ఆలయాల పునఃనిర్నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు దాతలు అందించే నిధులు సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు జమ చేయడం జరుగుతుందన్నారు శుక్రవారం జిల్లా కేంద్రమైన కర్నూల్ కి చెందిన యూఎస్ఏ డాక్టర్ నాగినేని శంకరయ్య జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని జయమ్మ ఆమె కుమారుడు వంశీ విజయ్ ధర్మపత్ని ఆషాకిరణ్మయిరూ 1,00,116 లక్ష రూపాయల అందజేశారు ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను శ్రీ సంజీవరాయ స్వామి ధ్యాన మందిరంలో సత్కరించారు.

# వైభవంగా ముగిసిన దసరా వేడుకలు

## ఘనంగా శమీ వృక్ష దర్శనం, గ్రామోత్సవం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా ముగియగా విజయదశమిని పురస్కరించుకొని చివరి రోజు వాసవి మాత మరియు అంకాలమ్మ అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో భాగంగా భక్తులు శమీ వృక్షం వద్దకు ఊరేగింపుగా వచ్చి శమీ వృక్ష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి అమ్మవారు, అంకాలమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం కొనసాగగా తమ ఇళ్ల వద్దకు వచ్చిన అమ్మవారులను భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పాన్పు సేవ నిర్వహించి దసరా వేడుకలను ముగించారు. ఈ సందర్భంగా విజయదశమి రోజున అంకాలమ్మ దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమాలు, శుక్రవారం అమ్మవారి శాల యందు ఆయా ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రజలందరికీ వినియోగించారు.




# పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకే డిజిటల్ బుక్

## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ విడుదల చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజల కోసం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ లాంచ్ చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, బద్వేలు నియోజకవర్గం యువనాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డిల ఆదేశాల మేరకు పోరుమామిళ్లలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో కలసి వైయస్సార్సీపీ డిజిటల్‌బుక్ క్యూఆర్‌కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 15 నెలలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారని, సోషల్ మీడియా వారిని సైతం వదిలిపెట్టడం లేదని వారిపై కూడా అక్రమంగా కేసులు పెడుతూ ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధిరావడం లేదన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చర్యలు ఖాయమని,ఎక్కడున్నా వారిని చట్టం ముందు నిలబెడతామని ఎవరికైనా అన్యాయం జరిగిన డిజిటల్ బుక్‌లో నమోదు చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ మరియు జిల్లా డాక్టర్ విభాగ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచులు కల్లూరి రమణారెడ్డి, గాజుల పల్లె జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాజీవ్ భాష , చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధ మూర్తి రాజారెడ్డి, తులసి సురేష్, ఎంపీటీసీలు మహబూబ్ పీర, చంద్రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామసభ - అవగాహన కార్యక్రమం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం లచ్చంపల్లి రెవిన్యూ విలేజ్ మరియు బుచ్చింపల్లె చిన్నాయ పల్లె గ్రామాలలో రీ సర్వే శుక్రవారం ప్రారంభించారు. డిప్యూటీ తాసిల్దార్ మండల సర్వే, తాలూకా సర్వే మరియు రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తో కలిసి సమావేశం నిర్వహించారు.

# చిన్న సింగన పల్లెలో మూడవ విడత భూ సర్వే ప్రారంభం

## తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వే కార్యక్రమం దువ్వూరు మండలంలోని చిన్న సింగన పల్లె గ్రామంలో సోమవారం నుంచి ప్రారంభమవుతుందని మండల తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్న సింగనపల్లి గ్రామ సచివాలయంలో రైతుల సమావేశంలో మాట్లాడుతూ మూడో విడత భూ సర్వే లో చిన్న సింగన పల్లె గ్రామంలో సోమవారం నుంచి జరగనున్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ తమ పొలాల దగ్గరికి రెవిన్యూ అధికారులు వచ్చినప్పుడు అధికారులకు రైతులు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా , మండల సర్వేయర్ మదనమోహన్ రెడ్డి, వీఆర్వో వెంకటేశ్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వైభవం... వాసవీ మాత తొట్టి మెరవణి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దేవీశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా గురువారం అర్ధరాత్రి విజయలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు గ్రామోత్సవం (తొట్టిమెరవణి) కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని గజమాలలతో, ఆభరణాలతో అలంకరించి శ్రీచక్రం ఉన్న పంచలోహ హంస వాహన రథంపై ఆశీనులను చేసి పురవీధులలో వాసవీ నామస్మరణ మధ్య అట్టహాసంగా ఊరేగించారు. ఈ రథం పురవీధుల్లో తిరగడం వల్ల అశుభాలు తొలగి మంచి జరుగుతుందన్ని భక్తుల విశ్వాసం. అమ్మవారిశాల నుంచి ప్రారంభమైన తొట్టిమెరవణి బంగారు అంగళ్లవీధి, పప్పుల బజార్ మీదుగా పుట్టపర్తి సర్కిల్కు చేరుకుంది. అనంతరం నుంచి శివాలయం ఎదురుగా మార్కెట్లో రకరకాల బాణసంచా పేలుళ్లు, చెట్లు, రాకెట్లు, పాములు వంటి వాటిని పేల్చి విజయదశమి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. హర్యాణా కాళికామాత కళాకారుల ప్రదర్శన, కాంతార ప్రదర్శన, కేరళ సింగారి మేళం. ప్రత్యేక విద్యుత్ దీపాల సెట్టింగ్, డూప్ కళాకారుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలు అమ్మవారి కొట్టిమెరవనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు అమ్మవారి తొట్టిమెరవణి కొనసాగింది. అమ్మవారిని దర్శించేందుకు వచ్చిన భక్తులతో పురవీధులు కిటకిటలాడాయి. శమీదర్శన మహోత్సవం. తొట్టిమెరవని వేడుకల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు పాల్గొని ఉంటారని అంచనా. ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు



బుశెట్టి రాంమోహన్రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి వల్లెంకొండు ప్రతాప్, జాలాది పరమేష్, బుశెట్టి రాజశేఖర్, కొప్పర్తి మధుసూధన లింగయ్య. నిచ్చెనమెట్ల గోపి, సీవీ సురేష్, ఆర్యవైశ్య సభ నాయకులు. సభ్యులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం ఉదయం వాసవీ మాత వసంతోత్సవం పురవీధుల్లో వైభవంగా జరిగింది. డప్పువాయిద్యాల సందడిమధ్య అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి దారివెంబడి భక్తులు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతి ఇచ్చి భక్తిశ్రద్ధలతో పూజించారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన అవగాహన

ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమం. - వ్యవసాయ యంత్రాలపై జీఎస్టి 12 నుండి 5% తగ్గింపు రైతులకు లాభదాయకం. - వ్యవసాయ పరికరాలపై జీఎస్టి తగ్గింపులు రైతుకు చేయూత దేశ ప్రగతికిలిబాట. - వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి- జీఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి .



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుంచి పాత బస్టాండు సర్కిల్ వరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జీఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 12% జీఎస్టి నుంచి ప్రస్తుతం 5% జీఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు .అదేవిధంగా జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తగ్గిన జీఎస్టి వివరాలను రైతులకు తెలియజేసి రైతులు సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. అదే విధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారులు వై. పుష్పలీల మరియు టి. స్వరాజ్య లక్ష్మి మరియు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో గురువారం శర్వర రాత్రి దసరా వేడుకలుఅంగ రంగ వైభోవ వంగగా సాగాయి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు రథం పై పుర వీధుల్లో కలయ తిరిగారు మహిళల కోలాట.ప్రదర్శనం అక్కట్టు కుంది రథం వెంబడి ప్రసాదంగా లడ్డునుపంపిచేశారు. అలాగేపాతూరు కొత్తూరు చౌడేశ్వరి దేవి ఆలయాల లో గ్రామ దేవతపెద్దమ్మ తల్లిఆలయం లో శ్రీరాజ రాజేశ్వరి దేవి అలంకారం లో అమ్మవారు భక్తులకు కను విందుచేశారు. ఆయా ఆలయాలలో భక్తులు క్యూ కట్టారు తీర్థ ప్రసా దాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వివాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అందులకు దుప్పట్లు పండ్లు పంపిణీ

### పంపిణీ చేసిన మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** డాక్టర్ యూసి గంగిరెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో శుక్రవారం జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వర ఆధ్వర్యంలో అందులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింహాద్రిపురం మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, వీరారెడ్డి లు హాజరై వారి చేతుల మీదుగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి పులివెందుల నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేని అన్నారు. ఆయన లేని లోటు ఇప్పుడు పూర్తిగా కనిపిస్తుంది అన్నారు. ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఉన్నటువంటి జమ్మి చెట్టుకు దసరా పండుగ సందర్భంగా మా రెడ్డి లతా రెడ్డి విశేష పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రతి ఇంట శుభాలు కలిగి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జరుగుతోందని, అంతేకాకుండా చంద్రబాబు సుపరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమ్మవారి దీవెనతో రాష్ట్ర నియోజకవర్గ ప్రజలందరికీ విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో గురువారం శర్వర రాత్రి దసరా వేడుకలుఅంగ రంగ వైభోవ వంగగా సాగాయి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు రథం పై పుర వీధుల్లో కలయ తిరిగారు మహిళల కోలాట.ప్రదర్శనం అక్కట్టు కుంది రథం వెంబడి ప్రసాదంగా లడ్డునుపంపించేశారు. అలాగే పాతూరు కొత్తూరు చౌడేశ్వరి దేవి ఆలయాల లో గ్రామ దేవతపెద్దమ్మ తల్లిఆలయం లో శ్రీరాజ రాజేశ్వరి దేవి అలంకారం లో అమ్మవారు భక్తులకు కను విందుచేశారు. ఆయా ఆలయాలలో భక్తులు క్యూ కట్టారు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వివాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యను పట్టించుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది

### రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు
### - పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** చీని రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లింగాల మండలంలోని చిన్నకుడాల గ్రామంలో ఉన్నచీని రైతులను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంత ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో చీనీ పంటను సాగు చేస్తున్నారని చెప్పారు. కనీసం చీని రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతే రాజు అనే విధంగా పరిపాలన చేసి, రైతులను ఆదుకున్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అమరావతిలో ఉన్న రైతుల నుంచి భూములు లాక్కొని ప్లాట్ వేసుకొని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం చెందాడని ఆరోపించారు. చీని కాయలకు ధర లేక రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు అన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుల ఆత్మహత్యల్లో ప్రథమ స్థానంలో ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజల ఓట్లతో గెలిచి ఉంటే ప్రజల పైన బాధ్యత ఉండేదని చెప్పారు. ఓట్ల చోరీతో గెలిచారు.. కాబట్టే ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రైతాంగం నుంచి చీని పంటను, అరటిపంట ను, ఇతర పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంటులో మాట్లాడేందుకు వెళ్లకపోవడం విడ్డూరమన్నారు. రైతుల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు రైతులకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని రైతులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమములో లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి,జిల్లా కార్యదర్శి జి .రమేష్,వినయ్,ఆదిల్, తడి తరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తులనే వాడాలి

### ఆర్థిక స్వాలంబన సాధించడమే లక్ష్యం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** విదేశీ ఉత్పత్తులు వద్దు, స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ పిలుపు మేరకు ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్, స్వదేశీ ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, ఆర్థిక స్వాలంబన సాధించడమే లక్ష్యమని ప్రజలకు అవగాహన కల్పించారు. మహాత్మాగాంధీ స్వదేశీ ఉద్యమాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా నడిపించారన్నారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహించేందుకు కేంద్రంలో మౌలిక ప్రధాని మోదీ, రాష్ట్రంలో సిఎం చంద్రబాబు, డీసిఎం పవన్ కళ్యాణ్ లు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే ప్రజలతో స్వదేశీ సంకల్ప ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఐదవ వర్ధంతి వేడుకలు ప్రజలకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏసీ గంగిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా అందులకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్లు పార్నపల్లెకిషోర్, కోడి రమణ, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, లు హాజరై అందులకు, ప్రజలకు అన్నాన్ని వడ్డించారు. అంతకుముందుగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేఖర్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అందులకు అన్నదానం చేయడం గొప్ప విశేషం అన్నారు. ఈసీ గంగిరెడ్డి చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, చంద్రమౌళి, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శ్రీరాములు, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, మోటా రాజశేఖర్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ, శాస్త్రీ, విజయదశమి వేడుకలు

**- గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలి**
**- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి, విజయదశమి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు. గురువారం చిత్రపటాలకు పూలమాలలతో నివాళి అర్పించారు. అనంతరం ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయమైన గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఆయన బోధనలు సత్యం, అహింస, సత్యాగ్రహం సార్వ ప్రాంతీయ మన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర నేత అని, నీతికి నిజాయితీకి నిర్భీతికి నిలువెత్తు నిదర్శనమన్నారు. అలాగే చెడుపై మంచి, దుర్మార్గంపై సన్మార్గం సాధించిన విజయానికి సంకేతం విజయదశమి పండుగ అని అన్నారు. లోక కంఠకుడైన మహిషాసురుని దుర్గాదేవి సంహరించిన సందర్భానికి సంకేతం ఈ పండుగ విశిష్టత అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అలివేలమ్మ, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, రాజా, నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు. ధృవకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయమైన గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఆయన బోధనలు సత్యం, అహింస, సత్యాగ్రహం సార్వ ప్రాంతీయ మన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర నేత అని, నీతికి నిజాయితీకి నిర్భీతికి నిలువెత్తు నిదర్శనమన్నారు. అలాగే చెడుపై మంచి, దుర్మార్గంపై సన్మార్గం సాధించిన విజయానికి సంకేతం విజయ దశమి పండుగ అని అన్నారు. లోక కంఠకుడైన మహిషాసురుని దుర్గాదేవి సంహరించిన సందర్భానికి సంకేతం ఈ పండుగ విశిష్టత అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అలివేలమ్మ, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, రాజా, నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అహింస మార్గాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, తెలంగాణ వలి, బాలకృష్ణారెడ్డి, రమేష్, మహమ్మద్, ఫయాజ్, మల్లికార్జున, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో గాంధీ జయంతి

**చిత్రపటానికి ఘన నివాళులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురు వారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం-6 ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బధ్రత ముఖ్య అధికారి శరవణ్ కుమార్ హాజరై మాట్లాడారు. గాంధీజీ జీవితం, తత్వశాస్త్రం, స్వాతంత్ర్య ఉద్యమం, అహింస మార్గం కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన జయంతి రోజును అంతర్జాతీయ అహింస దినోత్సవంగా జరుపు కుంటా రన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి డా.కోనప్ప మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బధ్రత పర్యవేక్షకుడు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దసరా ఉత్సవాలు

**- మూలవిరాట్ అమ్మవారికి విశేష పూజలు**
**- నక్షత్ర హారతి, ఐదు రకాల హారతులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా ముగిసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం విజయదశమి సందర్భంగా ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మూల విరాట్ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతులు, నక్షత్ర హారతి ఇచ్చారు. లలితా సహస్ర నామాలు, అష్టోత్తరా నామావళి పఠించారు. ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో సాయంత్రం శమి దర్శనంలో విజయలక్ష్మి దేవిగా దర్శన మిచ్చారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్ ఆంజనేయస్వామి గుడి వద్ద వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ మనవరాలు ఓతూరు హైరా పుట్టినరోజు సంద ర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి, పట్టణఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ వైస్ చైర్మన్ సర్వత్తం రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి లు హాజరై పేద ప్రజలకు అన్నాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ హైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ఓతూరు హైరా ను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వీరారెడ్డి, దాసరి ఈశ్వరయ్య, సోపాల వీర, పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ, శాస్త్రీ జయంతి వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆమ్ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. గురువారం ఆప్ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ తో కలిసి వీరి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం రహంతుల్లా మాట్లాడుతూ అహింస మార్గంలో దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన యోధుడు గాంధీజీ అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అలాగే భారతరత్న, మాజీప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశం పట్ల, ప్రజల పట్ల సేవగుణం కలిగి నీతికి నిజాయితీకి నిర్భీతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. ఆనాటి ఎందరో మహానుభావులు దేశం కోసం బలిదానం చేశారన్నారు. అయితే ఈనాటి పాలకులు దేశ సంపదను తమకు అనుకూలమైన వారికి ధారాదత్తం చేస్తున్నట్లు మండిపడ్డారు. ప్రజా హక్కులను కాల రాస్తూ ప్రశ్నించే వారిపై దేశద్రోహం కింద అనక తొక్కి రాక్షస ఆనందం పొందుతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీరుబాషా, గౌస్, ఖదీర్, షఫీ, యాసిన్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం - ఏఈ నాగరాజు



**ఖాజీపేట - మేజర్‌న్యూస్ :** మండల వ్యాప్తంగా పలు చోట్ల శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ నాగ రాజు ఒక ప్రకటనలో తెలి పారు. ఖాజీ పేట సబ్ స్టేషన్ పరిధిలోని 11కె.వి సర్వ రాన్ పేట ఫీడర్, ఏటూరు సబ్ స్టేషన్ పరిధిలోని11 కె.వి కె.వి తిమ్మా రెడ్డిపల్లె ఫీడర్, నాగ సానిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని11 కె.వి జయరాంపేట ఫీడర్ ,కూన వారిపల్లి సబ్ స్టేషన్ పరిధి లోని 11కె.విఎక్స్‌ప్రెస్ ఫీడర్, దుంపల గట్టు సబ్ స్టేషన్ పరిధిలోని చేముల్లపల్లి ఫీడర్, ముత్తులూరుపాడు సబ్ స్టేషన్ పరిధి లోని ముత్తులూరుపాడు ఫీడర్ విద్యుత్ తీగల కింద పెరిగిన చెట్ల తొలగిం పుకార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 7:30గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగు తుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ నాగరాజు కోరారు

# భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భగత్ సింగ్ జయంతి మరియు దసరా పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ అధ్వర్యంలో బద్వేలులో కడప జిల్లా స్థాయి భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని గురువారం నాడు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ నందు ఫైనల్ మ్యాచ్ విజయ వంతంగా జరిగిందని విన్నర్స్,రన్నర్స్ కు బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి,బద్వేలు అర్బన్ సిఐ లింగప్ప డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ లు కప్పులు,మెడల్స్,ప్రైజ్ మని విన్నర్ కు 15000, రన్నర్ కు 10000 ఇవ్వడం జరిగింది.గురువారం నాడు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ నందు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన టోర్నమెంట్ అభినందన సభ జరిగింది.ఈ సందర్భంగా బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి,అర్బన్ సిఐ లింగప్ప లు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంచే క్రీడలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకత్వానికి అభినందనలు అన్నారు.యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సన్మార్గంలో పుట్టిన దేశానికి,ప్రాంతానికి,తల్లిదండ్రులకు మంచి పేరు,ఖ్యాతిని తేవాలని అన్నారు.ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా యువత ఉండాలన్నారు.గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను తర్మకొట్టాలని ఆ శక్తి ఒక యువతకి మాత్రమే ఉందని అన్నారు.యువత మున్సిపల్,పోలీసు శాఖ కలిసి బద్వేలు అభివృద్ధికి పాటుపడదామని యువత కలసి రావాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,ధృడత్వానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ముడియం.చిన్ని,వీరణాల.శివకుమార్ లు మాట్లాడుతూ డి.వై.ఎఫ్.ఐ నిరుద్యోగ సమస్య పై పోరాడుతూ అందరికీ విద్యా,అందరికీ ఉపాధి లక్ష్యం కోసంపనీచేస్తుందన్నారు.మహనీయుల,స్వతంత్ర్య సమర యోధుల



జయంతులు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు,క్రీడా పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అన్నారు.అందులో భాగంగానే దేశ స్వాతంత్ర్యం కోసం అమరుడైన విప్లవ యువ కిషోరం షహీద్ భగత్ సింగ్ జయంతి,చెడు పై మంచి సాధించినదసరాపండుగనుపురస్కరించుకొని బద్వేలు లో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు.టోర్నమెంటు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో జరిగిందని పాల్గొన్న క్రీడా కారులందరికీ అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.రాబోవు రోజులకు డివై ఎఫ్ ఐయువజన సమస్యల పై పోరుబాట పడుతుందని ఈ పోరాటంలో యువత అందరూకలిసిరావాలనిపిలుపునిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి సుధాకర్ సురేష్ నాగేంద్ర సుబ్రహ్మణ్యం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ సందర్శన

### – అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తాం

### – జనసేన ఇంఛార్జ్ డా.హరీష్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక కడప రోడ్డులోని వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ ని జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ డా.హరీష్ సందర్శించారు. శుక్రవారం స్థానిక జనసేన, బిజెపి నాయకులతో కలిసి పార్క్ పరిసరాలను పర్యవేక్షించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. పార్క్ అన్ని సౌకర్యాలు కలిగి ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీకీ భారంగా ఎందుకో మారిందో తెలియడం లేదన్నారు. ప్రతి నెల రూ.50 వేలు పైగా అదనపు భారం పడుతుందన్నారు. దీంట్లో 12 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లున్ని నోట్లో శని అన్నట్లు తయారైందన్నారు. ప్రతి రోజూ వెయ్యి రూపాయలు టికెట్ లు వసూలు అవుతున్నా, వీటిపై సరైన రికార్డులు లేవని, ఆ మొత్తం పంచాయతీకి అందుతుందో లేదో తెలియాల్సి ఉందన్నారు. పార్క్ అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని డా.హరీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా, ఐటిడిపి కోఆర్డినేటర్ చైతన్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లి, జనసేన నాయకులు జయచంద్ర, శ్యామ్, మనోజ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలం లోని గుడిపాడు గ్రామం లో నిబంధనలు పాటించని ఆర్.ఎం.పి. క్లినిక్ సీజ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరుమండలం లోని గుడిపాడు లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పి. రామమోహన్ ఆర్.ఎం.పి. క్లినిక్‌ను . డాక్టర్ హేచ్. సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సీజ్ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఈ క్లినిక్‌లలో పరిమితికి మించి వైద్యం రోగులకు చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ తనిఖీల్లో భాగంగా, అధికారులు క్లినిక్‌లో వాడిన యాంటిబయాటిక్స్, సెలైన్ బాటిల్స్‌తో పాటు సెలైన్ పెట్టు టకు మంచాలు మరియు ఆక్సిజన్ సిలిండర్ తో పాటు పిల్లలకు నెబులైజర్ పెట్టడం , వాడిన వైద్య సామాగ్రిని కనుగొన్నారు. ఇది ఆర్.ఎం.పి.లు తమ పరిమితులకు మించి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేస్తోంది. సరైన అర్హతలు, అనుమతులు లేకుండా ఇలాంటి వైద్యం చేయడం రోగుల ఆరోగ్యానికి ప్రమాదకరం.ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఇ.ఓ. పి. రాజగోపాల్, చంద్రమౌళి,ప్రభాకర్ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** విజయ దశమి పురస్కరించుకొని గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని ఆయుధాగారంలో ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయుధాలు, మోటార్ ట్రాన్స్ పోర్ట్ విభాగం లో పలు వాహనాలకు పూజలు చేశారు. జిల్లా పోలీసు ఆయుధాగారం ఆవరణలో దుర్గామాత చిత్రపటాన్ని పెట్టి అన్నిరకాల తుపాకులను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కర్పూర హారతి ఇచ్చి ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం మోటార్ ట్రాన్స్ పోర్ట్ విభాగానికెళ్లి పోలీసులు నిత్యం వినియోగించే ద్విచక్ర వాహనాలు, కార్లకు ఎస్పీ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ గారు, ఆర్.ఐలు సోమశేఖర్ నాయక్, టైటస్, ఏ.ఓ వెంకటరమణ,టూ టౌన్ సి.ఐ జి.సుబ్బారావు, రిమ్స్ సి.ఐ రామకృష్ణారెడ్డి, చిన్నచౌక్ సి.ఐ ఓబులేసు,పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు శంకర్, ఆర్.ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్కీడ్రా విజేతకు నగదు బహుమతి అందచేత



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు పడమటి వీధిలో వేలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 96వ దసరా నవరాత్రుల సందర్భంగా సంవత్సరం లోపు పుట్టిన ఆడ బిడ్డలకు చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతకు బహుమతిని సీఐ కృష్ణా రెడ్డి,యువనేత గుగిళ్ళ చాణుక్య గురువారం అంద జేశారు.శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయం వద్ద విజయదశమి రోజున నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో చెన్నూరు మండలం ముండ్లపల్లి గ్రామానికి చెందిన తిప్పాని గోవర్ధన్ కుమార్తె తిప్పాని అధ్యా శ్రీ కి అదృష్టం వరించి విజేతగా నిలిచింది పాప తల్లితండ్రులకు 50000 రూపాయలు నగదు బహుమతిని సీఐ కృష్ణా రెడ్డి,స్పాన్సర్ గుగ్గిళ్ళ చాణిక్య,మోక్షనందన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పోసా ఆనంద్,విజయ్ కుమార్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రావులపల్లె గ్రామ సచివాలయంలో గురువారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రవి, బత్తల నాగ శివ, లగసాని సిద్దయ్య, పశు వైద్య సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మన వార్డు..మన బాధ్యత..! లో భాగస్వామ్యం కావాలి

### సోషల్ డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.అలీఖాన్



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం కోసం దేశంలోని ప్రజలందరూ మన వార్డు మన బాధ్యత కార్యక్రమంలో భాగమైతే మొదటగా ఆ పట్టణం తర్వాత నగరం తర్వాత దేశం అన్ని అంశాల్లో అభివృద్ధి చెందుతుందని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పఠాన్ అలీ ఖాన్ అన్నారు.ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మన వార్డు మన బాధ్యత అనే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పట్టణంలో ప్రతి డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఆయా ఫోన్ నెంబర్లను ఇందులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ కావలసిన మంచినీటి, సౌకర్యం ,డ్రైనేజీ ,వీధిలైట్లు, చెత్త సేకరణ, వైద్యం, ఆరోగ్యం ,పోలీస్ , ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించిన అన్ని విషయాలను కూడా పోస్టర్లో ఉంచామన్నారు. కాబట్టి ప్రజలందరూ కూడా తమ తమ సమస్యలను తగిన విధంగా ప్రభుత్వానికి తెలపడానికి తమ వంతు గొంతును వినిపించాలని ఆ గొంతుకకు ఒక వేదికగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఒక మార్గదర్శిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలందరూ వీటిలో భాగం కావాలని, ప్రజల అభివృద్ధిని ,పాలకులు ,ప్రభుత్వ అధి కారులు దగ్గర ఉండి , చూచుకొనే విధంగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ నిలు స్తుందని అన్నారు. ప్రజలందరికీ స్వేచ్ఛ ,సమానత్వం ,సమన్యాయం, అందే విధంగా పార్టీ నిలుస్తుందని ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిపుల్లా, సయ్యద్ షబ్బీర్ బాషా పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో గురువారం రాత్రి టూ టౌన్ పరిధిలోని అమ్మవారిశాల, తాలూకా పరిధిలోని విజయదుర్గా దేవి అమ్మ వారి దేవాలయాలు జిల్లా ఎస్పీ నచికేత విశ్వనాధ్ సందర్శించి పోలీస్ అధికారులకు బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు,ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పి ఆదేశించారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా ట్రాఫిక్ కు అవాంతరం లేకుండా చూడాలని పేర్కొన్నారు, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఎక్కువగా మహిళలు రానున్న నేపథ్యంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. సి.సి కెమెరాల ఏర్పాటు తో పాటు క్రైమ్ పార్టీలతో నిఘా ఉంచాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడారు. 'నేత్ర' వాహనం సందర్శించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సి.ఐ జి. సుబ్బారావు, తాలూకా సి.ఐ రెడ్డెప్ప, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, కమాండ్ కంట్రోల్ ఎస్.ఐ జీవన్ రెడ్డి, తాలూకా ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రికి నివాళులర్పించిన వైఎస్ భారతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మామ,ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్ భారతి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్లో వైయస్ భారతి రెడ్డి ఈసీ సుగుణమ్మ, ఈసీ దినేష్ కుమార్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ తదితర కుటుంబ సభ్యులతో కలిసి ఈసీ గంగిరెడ్డి ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యులుగా పేరొందిన ఈసీ గంగిరెడ్డి హస్తవాసి మంచిదని పులివెందుల ప్రజల అపార నమ్మకం.అనంతరం ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా భాకరాపురంలోని దినేష్ నర్సింగ్ హెూమ్ లో ప్రత్యేక ప్రార్థనలో వైయస్ భారతమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు. ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చింతకొమ్మదిన్నెలో ఈ నెల 7 వ తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం.

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల ప్రజా పరిషత్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి సంబంధిత మండల స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేసినట్టు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు తమ శాఖలతో సంబంధమైన వివరాలు/నివేదికలు ఒకే ఏ4 పేపర్ పరిమితిలో సమర్పించాలని ఆదేశించబడింది.ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ నీటిపారుదల, పారిశుధ్య శాఖ, విద్యాశాఖ, ఉపాధి హామీ పథకం, స్త్రీశిశు సంక్షేమ శాఖ, పశు వైద్య శాఖ, విద్యుత్ శాఖ, వెలుగు, గృహ నిర్మాణ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల శాఖల అధికారులు తప్పకుండా హాజరై, అవసరమైన నివేదికలను సమర్పించాలని కోరడమైనది. ఈ సమావేశంలో ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు చర్చించబడి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సమావేశముకు సంబందించిన పార్లమెంట్ సభ్యులకు, శాసన సభ్యులకు, యం. పి. టి. సి, జెడ్. పి. టి. సి, గ్రామ సర్పంచులకు, అధికారులకు సమాచారం పంపించామని తెలియజేశారు

## వైసిపి పార్టీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

### డిజిటల్ బుక్ ఏంటో చూపిస్తాం – ఎమ్మెల్యే డాక్టర్ సుధా

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలనలో అన్యాయానికి గురవుతున్న వైసిపి పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల కోసం వైసిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ లాంచ్ చేశారని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు శుక్రవారం అట్లూరు మండల కేంద్రంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పార్టీ కార్యకర్తలను నాయకులను ఇబ్బందులకు గురి చేసే వారిని భవిష్యత్తులో ఎవ్వరిని కూడా విడిచి పెట్టే పరిస్థితి ఉండదన్నారు వైసిపి పార్టీ శ్రేణులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని పార్టీ శ్రేణులకు భరోసానిచ్చారు ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల కోసం పనిచేయాలే గాని రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు ఎక్కువయ్యాయని రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాలికి వదిలేసారని వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్టులను వైసీపీ ప్రభుత్వంలో పని చేసిన అధికారులను ఇబ్బందులకు గురి చేయడం వారిపై అక్రమంగా కేసులు పెట్టడం అనాగరికంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పనిచేసే కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని స్పష్టం చేశారు అప్రజాస్వామ్యంగా పనిచేసే అధికారులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు ఎవరికి ఏ అన్యాయం జరిగినా సమస్యతోపాటు ఇబ్బంది పెట్టిన వారి వివరాలు ఫోటోలు సమాచారం నమోదు చేయాలని సూచించారు ఈ వివరాలు నేరుగా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి వెళ్తాయన్నారు ఇబ్బంది పెట్టిన వ్యక్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీని లాక్కున్న వారితో బాలకృష్ణ తిరగడం సిగ్గు అనిపించడం లేదా అని నిలదీశారు తండ్రి పార్టీని లాక్కున్న వాటి



గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి బాలకృష్ణది కాదన్నారు ఆయనకు ఏ సర్టిఫికెట్లు ఉన్నాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు అహర్నిశలు రాష్ట్ర ప్రజల కోసం తపన పడే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని సంక్షేమం అంటే ఏంటో పరిపాలన చేస్తే ఏ విధంగా ఉంటుందో దేశానికే దిక్సూచిగా నిలిచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని దేశ చరిత్రలో ?1,32 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి ఇప్పటివరకు చేయలేదని గుర్తు చేశారు ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ల నియోజకవర్గం అధ్యక్షుడు రమణారెడ్డి వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు బాలమునిరెడ్డి మల్లికార్జున రెడ్డి పెద్ద పోలిరెడ్డి మాధవరెడ్డి జిల్లా కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి భాస్కర్ రెడ్డి, నరసారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్, మద్దిక ముని రెడ్డిఆర్వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దువ్వూరు పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా పోలీసులు వాడు తున్న తుపాకులకు మరియు వాహనాలకు గురువారం దువ్వూరు పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ నిర్వహించారు. గురువారం ఏఎస్ఐ లు సుబ్బయ్య,భూషణం హెడ్ కానిస్టే బుల్ లక్ష్మిపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, జాషువా, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గామాత కరుణ కటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం అన్నారు. సమాజంలో చెడును పారద్రోలెందుకు పోలీసు విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**రిమ్స్ కడప మేజర్‌న్యూస్ :** శ్రీనివాస గోవిం దమల సేవాసమితి ఆధ్వ ర్యంలో, శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని రిమ్స్ హాస్పి టల్‌లో అన్న ప్రసాద వితరణ కార్య క్రమం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా కీర్తి శేషులు పి.వీరమ్మ నాల్గవ వర్ధంతిని పురస్కరి ంచుకొని ప్రత్యేకంగా ఈ సేవా కార్య క్రమం చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో భాగంగా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అన్న ప్రసాదం పంపిణీ చేయ బడింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి అనేకమంది దాతలు తమ సహాయ సహకారాలు అందించి భాగస్వాములయ్యారు.ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రముఖ దాతలు డాక్టర్ నాగచంద్రబాబు శేఖరరెడ్డి మరియు ముని భాగ్యమ్మ, రామ్మోహన్ రెడ్డిసునీల్ కుమార్, గోపాల్, శివారెడ్డి ,సింగయ్య,శివరాం ప్రసాద్,సురేష్,శీను పవన్,లయ కృష్ణ,చెంగయ్య జయకృష్ణ ఆడిటర్,ఈశ్వర్, సుమన్, రామ సుబ్బయ్య, యోగేశ్వరరెడ్డి, నారాయణ స్వామి,గంగాధర్ (ఐసీఐసీఐ).ఈ సేవా కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని సేవాసమితి సభ్యులు రామసుబ్బయ్య ఆకాంక్షించారు.

# మూడు కోట్ల రూపాయలతో సిద్ధమూర్తి పల్లి

### – వెంకటాపురం రోడ్డుకు శంకుస్థాపన చేసిన రితేష్ రెడ్డి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మూడు నెలల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు ఈ ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లోనూ మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పిస్తుంది అని బద్వేల్ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి కలసపాడు మండలంలో విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు ముందుగా కలసపాడు మండలంలోని సిద్ధమూర్తి పల్లె నుంచి వెంకటాపురం వెళ్లే రోడ్డుకు శు క్రవారం నాడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల కేటాయించామని మూడు నెలలలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అంకెల గారడితో రోడ్లను నిర్లక్ష్యం చేసి ప్రజలను గతుకుల రోడ్లలో అవస్థలకు గురి చేశారన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక ఇబ్బందుల ఉన్న ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రజల ఇబ్బందులను గమనించి అవసరమైన ప్రతి చోట నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ పనులను కాంట్రాక్టర్ మన్నె



మల్లికార్జునరెడ్డి మూడు నెలల్లో పూర్తి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లె చిన్న రంగారెడ్డి పెండ్లిమర్రి గ్రామ టిడిపి నాయకుడు కొండా లక్ష్మీరెడ్డి సిద్ధమూర్తి పల్లె తిరుపాల్రెడ్డి సిద్ధారెడ్డి సుర భాస్కర్ రెడ్డి లక్కాకుల వెంకటేశ్వర్లు లింగారెడ్డి పల్లె మస్తాన్ ఎగువ తంబళ్లపల్లె టిడిపి నాయకులు దాదా హయత్ సత్తార్ పాల్గొన్నారు

# అనాదిగా వెల్లాలలో సంప్రదాయం

**సతీ సమేతంగా స్వామి వార్ల దర్శనం**
**సందడిగాసాగిన శమీ దర్శనం**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైనవెల్లాలలో గురువారం విజయదశమిని పురస్కరించుకుని సాయంత్రం సతీసమేతంగా స్వామి వార్ల శమీ వృక్ష దర్శనాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి సంజీవరాయ స్వామి,గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు.మేళ తాళాలు మంగళ వాయిద్యాలు భజన సంకీర్తనల మధ్య నడుమ స్వామి వార్ల శమీ వృక్ష దర్శనం ఘనంగా జరిపారు సచివాలయం వద్ద ఉన్న జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడ సాంప్రదాయ ప్రకారం ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి బాణాలను వదిలారు ఆలయ మాడవీధుల్లో స్వామి వార్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుద్దేల ఇద్దరి సూర్యనారాయణ రెడ్డి, సుంకు గారి నరసింహారెడ్డి, గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, దుద్దేల ఆదినారాయణ రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు పాల్గొన్నారు

### అంకాలమ్మ దసరా ఉత్సవం



మండల కేంద్రమైన రాజుపాళెంలో కొలువై ఉన్న గ్రామ దేవత అంకాలమ్మ విజయలక్ష్మి దేవి అలంకారంలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక పూజలు అనంతరం సాయంత్రం గ్రామ దేవత అంకాలమ్మను ఊరేగింపుగా పెద్దమ్మ గుడి వద్దకు తీసుకువెళ్లారు అక్కడ అమ్మవారికిశమీ వృక్ష దర్శనం నిర్వహించారు అనంతరం అంకాలమ్మ గ్రామోత్సవం వైభవంగా సాగింది పెద్ద ఎత్తున మహి ళలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

**అత్యంత వైభవంగా అమ్మవార్లు శమీ దర్శనం**



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక మున్సిపల్ పరిధిలో ప్రజలు ఆనందోత్సవాల నడుమ విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ అలంకారాలలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం విజయదశమి రోజు సందర్భంగా దసరా ఉత్సవాలలో భాగంగా శమీ దర్శనం వైభవంగా స్థానిక కడప రోడ్డులోనీ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. విజయానికి సకల శుభాలకు సిరి సంపదలకు చిహ్నమైన శమి వృక్షాన్ని దర్శించి పూజలు నిర్వహిస్తే శుభప్రదం అని విజయదశమి పర్వదినాన ఈ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయా దేవాలయాలకు రంగురంగుల దీపాలంకరణ లతో వివిధ రకాల డప్పు వాయిద్యాలతో కోలాటాలతో శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి, శ్రీ మహా అంకమ్మ తల్లి, శ్రీ చౌడేశ్వరి దేవి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల ఊరేగింపు సాగింది. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ విశ్వనాథ్ రెడ్డి భద్రతా చర్యలు చేపట్టారు.

# ముగిసిన దసరా ఉత్సవాలు

**అమ్మవారికి విశేష పూజలు**
**నక్షత్ర హారతి, ఐదు రకాల హారతులు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా ముగిసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అరవేటి సుబ్బారావు వెల్లడించారు. గురువారం విజయదశమి సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహమూర్తిశర్మ నేతృత్వంలో మూల విరాట్ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతులు, నక్షత్ర హారతి ఇచ్చారు. లలితా సహస్ర నామాలు, అష్టోత్తరా నామావళి పఠించారు. ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో సాయంత్రం శమిదర్శనంలో విజయలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. రాత్రి అమ్మవారిశాల నుంచి, పురవీధులలో అమ్మవారిని మేళా తాళాలతో ఊరేగించారు. తెనాలి వారి బ్యాండ్ సెట్‌తో, మహిళలచే కోలాటం, చెక్కభజనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆర్యవైశ్యులంతా వసంత మహోత్సవంలో ఆనందోత్సవంతో జరుపుకున్నారు.ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు లింగం పట్టాభి రామయ్య, వివి స్వామి, ఆరవేటి రవీంద్ర , ఆర్యవైశ్య కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వసంతోత్సవంతో ముగిసిన దసరా మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా మహోత్సవంలు వసంతోత్సవం తో వైభవంగా ముగిసినట్లు అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అశేష జనవాహిని మధ్య మేళ తాళాలతో డ్రప్పు వాయిద్యాలతో శ్రీ వాసవి అమ్మవారు పురవీధుల గుండా ఊరేగింపుగా నరసన్న పల్లెలో ఉండే జమ్మిచెట్టు వెళ్లారు. అక్కడ విశేష పూజలు చేశారు. అనంతరం దసరా ఉత్సవాలలో విశేష పూజలు నిర్వహిం చిన లడ్డును వేలం పాట నిర్వహించగా రూ.51000లకు అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు దంపతులు దక్కించుకున్నారు. వేలంపాటలో ఈ లడ్డు మాకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం ఆయన అన్నారు. శుక్రవారం శ్రీ వాసవి కనక పరమేశ్వరి అమ్మవారు ఊరేగింపు ముందు ఆర్యవైశ్య పెద్దలు పిల్లలు మహిళలు ఆనందంతో వసంతోత్సవం చల్లుకుంటూ జై వాసవి మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అమ్మవారు ఊరేగింపు లో ఆర్యవైశ్యులు వారి ఇంటి ముందు ఆర్యవైశ్య మహిళలు టెంకాయ కర్పూరం ఇచ్చి మ్రొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అమ్మవారి శాల కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు యాదాల్ల వెంకట సుబ్బయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, దుగ్గిశెట్టి గురవయ్య ,పత్తి సురేష్ , మాకం సుధాకర్ ,సుంకు శేషాద్రి, పత్తి రమేష్, పబ్బతి కిషోర్, తదితరులు ఉన్నారు.

## స్టార్టప్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప - మేజర్‌న్యూస్:** కడప నగరంలోని స్థానిక ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో పీఈబి టెక్నాలజీ ఆధారంగా చేపడుతున్న స్టార్ట్ అప్ కడప ఎంట్రప్రెన్యూర్షిప్ సెంటర్ నిర్మాణ బేస్మెంట్ పనులను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి హౌసింగ్ రాజారత్నంను పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# పాములూరు గుట్టలను కాపాడాలి

**అఖిలపక్ష నేతల డిమాండ్**



**కడప - మేజర్‌న్యూస్:** వేంపల్లె మండలం పాములూరు గుట్టలను చెరబట్టిన తెలుగుదేశం పార్టీ నేత ఎద్దుల శేషారెడ్డి నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. వేంపల్లి - పులివెందుల మెయిన్ రోడ్డ్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో కోట్లాధి రుపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమణ చేసి పంట సాగుచేస్తున్న వేంపల్లి రెవెన్యూ అధికారులు మిన్నకుండి పోయారని మండిపడ్డారు. వేంపల్లి తహసీల్దారు పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేనప్పటికి ఇప్పుడు తెలుగు దేశం పార్టీ నేతలకు బయపడి ఆయన కూడా మౌనంగా ఉన్నారని తెలిపారు. పాములూరు గ్రామ పొలం సర్వే నెంబర్ 513లో ఆయన భూమిని ఆక్రమణ చేస్తున్నారని గతం నుంచి పిర్యాదు లు చేస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులలో చలనం లేదన్నారు. ఎద్దుల శేషారెడ్డి తన వెనుక జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి ఉన్నాడని పదే పదే గ్రామస్తులను బెదిరిస్తున్నారని వారు అన్నారు. పాములూరు గుట్టలు అమ్మగారిపల్లె, మర్రిపల్లె, పాములూరు, అయ్యవారిపల్లె, నాగూరు గ్రామస్థుల పశువుల పెంపకం కోసం ఉండేది. ఇప్పుడు దాని విలువ కోట్ల రూపాయల విలువైన స్థలం ఆక్రమణ జరిగింది. తెలుగుదేశం పార్టీ నేత ఎద్దుల శేషారెడ్డి గతంలో పాపాఘ్ని నదిని అక్రమణ చేసి అమ్ముకోవడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత సత్తార్, జాతీయ చేతి వృత్తుల ఐఖ్యవేదిక నేత అవ్వారు మల్లికార్జున, జనతాదల్ పార్టీ నేత ప్రతాప్ రెడ్డి ,రాయలసీమ అభివృద్ధి వేదిక నేత కారు ఆంజనేయులు, హేతువాద సంఘం నేత సి.ఆర్.వి ప్రసాద్ర రావు, ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ శ్రీనివాసులు, సిపిఐ యం.యల్ డబ్యూ రాము, లోక్ సత్తా క్రిష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్స్ ద్వారానే రేషన్ పంపిణి: టిడిపి నేత కొండా లక్ష్మీ రెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : రేషన్ సరుకుల పంపిణి మరింత పరదర్శకంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకోచ్చిన స్మార్ట్ రేషన్ కార్డ్స్‌ను కలసపాడు మండలం పెండ్లి మరి పంచాయతీలో పంపిణి చేసారు.కార్యక్రమంలో పాల్గోన్న టీడీపి నాయకులు లబ్ధిదారులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు ఒకేసారి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సురా రామ సుబ్బారెడ్డి పిరయ్య పంచాయతీ సెక్రెటరీ సుబ్బారావు డీలర్ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## పవళింపు సేవతో ముగిసిన శరన్నవరాత్రులు

**వాసవి అమ్మవారికి - భక్తిశ్రద్ధలతో ఘనంగా శరన్నవరాత్రులు**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా వాసవి మాతకు ప్రతిరోజూ అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు, ఏకాదశి రోజున దాసరి కార్యక్రమం ముగిసిన సందర్భంగా వాసవి మాతకు పవళింపు సేవను వైభవంగా నిర్వహించారు, ఆలయ ప్రాంగణం పల్లకీ, దీపాల అలంకరణ, సంగీత సేవలతో భక్తిమయంగా మారిపోయింది, స్థానికులు, భక్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి దర్శనంతో ధన్యత పొందారు, ఈ పవిత్రమైన దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు విజయవంతంగా సాగాయని శుక్రవారం నిర్వాహకులు తెలిపారు..

# “ఇండియా వైరస్ ఆర్ఎస్ఎస్” కు మోడీ రాజముద్ర

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం




భారతదేశానికి వందేళ్ళ పాటు పట్టిన పీడ, ప్రజల కు ఒక ప్రమాదకర వైరస్ లా మారిన రాష్ట్రీయ స్వయంసేవక్ పేరిట ఒక పోస్టల్ స్టాంపు, వంద రూపాయల నాణేన్ని మత విద్వేష పాలకుడు నరేంద్ర మోడీ విడుదల చేయడం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ , ఒక చీకటి రోజుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు .కడపలోని తన కార్యాల యంలో శు క్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందేళ్లు భారతదేశాన్ని మతవిద్వేషంతో ముక్క చెక్కలు చేసిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను కీర్తిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అత్యంత హీనమైన ఈ చర్య కు పాల్పడిన ప్రధాని నరేంద్ర మోడీ నీ చట్టపరంగా శిక్షించిన తక్కువేనన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక మతరక్కసి సంస్థగా దేశం మరిచిపోలేని నేరాలు, ఘోరాలు చేసిందని ఆరోపించారు. మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే, గోల్వాల్కర్ ఇతరులు ఆర్ఎస్ఎస్ కు చెందిన వారే అనే నిజం బహిరంగ రహస్యం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు కొమ్ము కాస్తూ దేశ విరోధులుగా వ్యవహరించారన్నారు. భారత రాజ్యాంగం, జాతీయ పతాకం, ప్రజాస్వామ్యం, భిన్నత్వంలో ఏకత్వం ను పూర్తిగా వ్యతిరేకించే ఆర్ఎస్ఎస్ సంస్థను స్వాతంత్ర్య పోరాటం చేసినట్లు మోడీ కీర్తించడం సిగ్గుచేటు అన్నారు . దేశాన్ని హిందూ, ముస్లింల పేరిట విడగొట్టి దేశ సమగ్రత, సుస్థిరత, శాంతిభద్రతలను సర్వనాశనం చేసిన సంస్థకు ఈరోజు నరేంద్ర మోడీ ప్రతి నిధిగా మారడం దారుణమన్నారు, 2002 సంవత్సరంలో గుజరాత్ ముఖ్య మంత్రిగా మోడీ, హోం మంత్రిగా అమిత్ షా ఇద్దరు కలిసి ఆర్ఎస్ఎస్ ద్వారా ముస్లింలపై మారణ హోమం చేశారన్నారు. ఇందుకు బిల్కిస్ భాను పై అత్యాచారం చేయడం వంటి అమానవీయ ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. 1992 వ సంవత్సరంలో బాబ్రీ మసీదును విధ్వంసం చేసి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో తుడిచిపెట్టిన అత్యంత దరిద్రపు సంస్థ గా ఆర్ఎస్ఎస్ నిలచిందన్నారు. ప్రపంచంలో నేర, ఘోర క్రిమినల్ సంస్థ ఆర్ఎస్ఎస్ మాత్రమేనని దుయ్యబట్టారు. వందేళ్లపాటు దేశాన్ని అస్థిరతపాలు చేసిన సంస్థను ఒక స్వచ్ఛంద సంస్థగా మోడీ పేర్కొనడం అతడి దిగజా రుడుతనానికి, మూరత్వానికి నిదర్శనమన్నారు.

# ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

### నూతనంగా శరణ్య ఫర్టిలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో నూతనంగా నిర్మించిన శరణ్య ఫర్టిలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమా దేవి హాజరై, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా భూమి రెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర (ఎమర్జెన్సీ) సేవలతో పాటు సంతాన సాఫల్యత (ఫర్టిలిటీ) వంటి ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయుక్తమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందించి, ఈ ప్రాంతంలో ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ శరణ్య కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల మేజర్‌న్యూస్ : విజయదశమి వేడుకల్లో సైదాపురం శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు ఆలయ నిర్వహణ ఆహ్వానం మేరకు గురువారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భూమిరెడ్డి ఉమా దేవి సైదాపురంగ్రామంలోని శ్రీ మారెమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఉమాదేవిని దుశాలలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉమా దేవి మాట్లాడుతూ, విజయదశమి ప్రజలందరి జీవితాల్లో విజయాన్ని, సంతోషాన్ని తీసుకురావాలని ఆకాం క్షించారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ నాయుడు, భాస్కర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వైయస్ భారతి రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని కదిరోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో సోమవారం కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధా ల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలు జరిగిన విషయం విధితమే, అయితే వివాహ వేడుకలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హాజరుకావాలని పిలుపునిచ్చారు. కానీ వివాహ వేడుకలకు హాజరుకాని తరుణంలో శుక్రవారం తండ్రి వర్ధంతి వేడుకలకు హాజరైన వైఎస్ భారతి రెడ్డి, వైఎస్ దినేష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ లు కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చ టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్య క్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో గాంధీ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గండికోట శివకుమార్ పూలమాల వేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు రెబ్బ నరసింహ, అజయ్, నాయకులు బిగ్ బాస్, చిన్నప్ప, శీనులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ 156 వ జయంతిని మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ ఇంచార్జ్ వై ఎస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజ్ మరియు మున్సిపల్ కమిషనర్ డి రాముడు తో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణం లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం కార్యాలయ నందు నూతనంగా ఏర్పాటు చేసిన గాలి మిషన్ ను వెల్డింగ్ మిషన్ లను వారు ప్రారంభించారు.కార్యక్రమంలోకౌన్సిలర్‌లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని సాయి బృందావనం ఫంక్షన్ హాల్ నందు గురువారం కీర్తి రెడ్డి మరియు శరత్ కుమార్ రెడ్డి ల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకలకు ముఖ్యఅ వేడుకలక భూమిరెడ్డి ఉమా దేవి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహబంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఓ శ్రీనివాసుల రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మహాత్ముని 156వ జయంతి ని పురష్కరించుకోని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం పులివెందుల కాంగ్రెస్ కార్యాలయం నందు పులివెందుల కాంగ్రెస్ నగర అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి అద్వర్యం లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మానవ ఇతిహాసంలోనే విలక్షణమైన ,విశిష్టమైన నాయకుడు మహాత్ముడు .ఆయన విశ్వ మానవుడు .అహింస ఆయన ఆయుధం .ఇంద్రుని వజ్రాయుధం కంటే ,అర్జునుని గాండీవం కంటే, శ్రీకృష్ణుని సుదర్శన చక్రం కంటే శక్తివంతమైంది గాంధీజీ ఆయుధమైన అహింస .ఆయన బోధనలు సత్యం ,అహింస ,సత్యాగ్రహం సార్వ ప్రాంతీయం, సార్వజనీనం,సార్వకాలీనం .ప్రపంచానికి ఆయన బోధనలే శ్రీరామరక్ష .సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడం, గ్రామ స్వరాజ్యాన్ని సాధించడం చేసినప్పుడే మహాత్మునికి అర్పించిన నిజమైన నివాళి అవుతుందని నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి , జిల్లా కార్యదర్శి జి.రమేష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు విజయ, నాయకులు నాగరాజు, చంద్ర బాబు,నాగేంద్ర,పాల్గొన్నారు

## శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవంలో జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి హాజరయ్యారు. డాక్టర్ శరణ్య మరియు డాక్టర్ నవీన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి లతారెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రజల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలు గల హాస్పిటల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, తెలియజేస్తూ పలుకు విషయాలను వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో శరణ్య నవీన్ కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు స్టీల్ క్యారియర్ల (గృహోపకరణాల) పంపిణీ

### సేవాతత్పరుడు నూర్ భాషా అధ్యక్షుడు రసూల్ విలక్షణ నాయకుడు

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప



**పులివెందుల, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణగల కార్యకర్తగా, నిరంతర శ్రామికుడిగా, ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ, విలువలతో కూడిన వ్యక్తిగా, ముఖ్యంగా వైఎస్ కుటుంబ విధేయుడిగా, సేవాతత్పరుడిగా, అందరి మన్ననలు చూరగొన్న ఓతూరు రసూల్ విలక్షణమైన ప్రజానేత అని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. నూర్ భాషా కార్పొరేషన్ మాజీ రాష్ట్ర చైర్మన్ ఓతురు రసూల్ మనవరాలు ఓతూరు ఐరా మూడవ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో రసూల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్నప్ప తదితరులు ఐరా జన్మదిన కేక్ కట్ చేసి దివ్యంగులకు అందించారు. అనంతరం రసూల్ ఆర్థిక సహాయంతో 20 మంది దివ్యాంగులకు గృహపకరణాలైన స్టీల్ క్యారియర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రసూల్‌ను వికలాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, నాయకులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వైయస్సార్ సిపి నాయకులు దేరంగుల చంద్రమౌళి, ఎర్రగుడిపల్లి కృష్ణమూర్తి, సంపత్, రామాంజనేయరెడ్డి, అంజనప్ప, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకురి రమణ నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ కలవుకూరి రమణ ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి, కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కె రంతు, సీతా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల మంజూరుకై 6న ఛలో మంగళగిరి

### ఎస్సీ ఎస్టీ హైర్‌బస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజా



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఎస్సీ ఎస్టీ హైర్ బస్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రాజా, రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయక్,పత్తూరు.దేవదానం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం జగనన్న బడుగు వికాసం పేరుతో ఎస్సీ ఎస్టీలను అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపిస్తామని సంవత్సరములోపే సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని చెప్పడంతో ఎస్సీ ఎస్టీలు అది నిజమని నమ్మి ఆనాడు ఆర్టీసీ లో టెండర్ వేయడం జరిగింది. టెండర్ లో హైర్ బస్సులు రావడంతో అప్పు సప్పులు తెచ్చిపెట్టి ఆర్టీసీలో బస్సులు పెట్టిన పరిస్థితి సబ్సిడీ వస్తుందని నమ్మకంతో ఇంట్రెస్ట్ ల పేరుతో అప్పులు తీసుకుని వచ్చి నాటి నుంచి నేటి వరకు బస్సులను తిప్పుతూ ఉన్న పరిస్థితి కొంతమంది కి ఆ అప్పులు కూడా పుట్టక బస్సులు తిప్పలేని పరిస్థితిలో వాటిలోన్లు కట్టలేక బ్యాంక్ వారు అ బస్సులను సీజ్ చేసి తీసుకెళ్లిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో వుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఆనాడు 2021 కి అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి నాటికి నాలాగూ సంవత్సరాలు పూర్తయిన పరిస్థితి ఏర్పడుతావుంది రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇదో వేస్తాం అదో వేస్తామని మంత్రులు కల్లబొల్లి మాటలు చెప్తూ ఎస్సీ ఎస్టీలను పారిశ్రామిక వంతులుగా చేస్తాము అని చెప్పి తీరా చూస్తే మోసం చేస్త ఉన్న పరిస్థితి ఏర్పడతా ఉంది కానీ ప్రభుత్వాలు చెప్పిన మాటలు విని మమ్మల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తారని ఆశతో పెట్టుబడి లేకపోయినా కూడా అప్పులు సప్పులు తెచ్చి అవి సరిపోక ఇంట్లో ఉన్న అరకురా బంగారాన్ని కూడా అమ్మి కొని ఇంటి స్థలాల డీఫారాలను కూడా తాకట్టు పెట్టుకున్న పరిస్థితి ఉంది తెచ్చుకున్న అప్పులకు ఇటు ఇంట్రెస్ట్ లు కట్టలేక అటు బస్సు ల లోన్లు కట్టలేక వాటిని నిలుపుకొక బతుకు భారమై బస్టాండ్ పాలైన పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్లో ఉన్న ఎస్సీ ఎస్టీలదని వారు తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మంత్రులు కాకుండా డైరెక్ట్ ముఖ్యమంత్రి మా బాధలు మా కష్టాలు మా ఆవేదనను అర్థం చేసుకుని మాతో సంప్రదింపులు జరిపి వీలైనంత త్వరగా సబ్సిడీ రుణాలపై ప్రకటన చేసి మంజూరు చెయ్యాలని సోమవారం 6 వ తేదీన ఎస్సీ ఎస్టీ ఐర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ నాగ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఏపిఐఐసి కార్యాలయం ముట్టడి కై జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీల హైర్ బస్సు ఓనర్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సాయినాథ్ శర్మ



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం పగడాల పల్లి గ్మానికి చెందిన రైతు కిసాన్ సంఘ్ మండల నాయకుడు అమ్మి గారి గంగిరెడ్డి కుమారుని వివాహ వేడుకలకు శుక్రవారం వై.ఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ సభ్యుడు సాయినాథ్ శర్మ హాజరయ్యారు.. వధువు సంకీర్తన వరుడు ఆనంద్ రెడ్డిలను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వై.ఎస్ఆర్సిపి గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన పెద్దిరెడ్డి రమణారెడ్డి

### ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

### జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బోడెల సాంబశివరెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తికి పెద్దిరెడ్డి వెంకటరమణ రెడ్డి చేసిన సేవలు ప్రశంసనీయమని జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బోడెల సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు ఆయన తీర్చిదిద్దారన్నారు. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వల్లి మాట్లాడుతూ రమణారెడ్డి నిబద్ధత ఆయన సేవా గుణం అంకితభావం కలవాడని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి రమణయ్య, గోపవరం మండల విద్యాశాఖ అధికారి రఘురాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొండా వెంకటరామిరెడ్డి, రుద్ర మూర్తి శ్రీమతి మెర్సీ మాలిని బాల అంకిరెడ్డి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి తిరు పాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు గుబ్బ చంద్రశేఖర్ అంకన్న గురివి రెడ్డి సగిలి సుదర్శన్ అన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి చిత్తా రాజశేఖర్ రెడ్డి సింగల్ రెడ్డి లక్ష్మి రెడ్డి పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, రంపాడు మాజీ సర్పంచి రాజనారాయణరెడ్డి, ముత్తుముల రాజారెడ్డి లెక్చరర్ శేసిరెడ్డి ఉపాధ్యాయుడు మల్లికార్జున రెడ్డి మన్నెం వారి పల్లె అయ్యప్ప రెడ్డి పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలకొలను నారాయణరెడ్డి. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల నేపథ్యంలో బందోబస్తు పర్యవేక్షించిన ప్రొద్దుటూరు డి.ఎస్పీ పి.భావన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో గురువారం రాత్రి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపు, తొట్టి మెరవణి సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డి.ఎస్పీ పి. భావన బందోబస్త్ ను అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో స్వయంగా పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎక్కువగా మహిళలు హాజరైన నేపథ్యంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. సి.సి కెమెరాల ఏర్పాటుతో పాటు క్రైమ్ పార్టీలతో నిఘా ఉంచారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామినీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు సతీమణి ఆయన కుమారుడు కోడలు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి , తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి,టిడిపి నాయకులు పూజ శివ యాదవ్, సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి,మేకల సుధాకర్, బిజెపి మండలాధ్యక్షుడు చంద్ర ఓబుల రెడ్డి , పుట్టాల శివ ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి . తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని వారు దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వాముల వారిని దర్శించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, జగన్మాత ఈ శ్రీఈశ్వరి దేవి అమ్మవారి చరిత్ర గురించి తెలుసుకు న్నారు. అనంతరం ఎంపీ కుటుంబ సభ్యులను కు ప్రసాదాలు అమ్మవారి చిత్ర పటంను అందజేశారు.

# సోములవారిపల్లె పంచాయితీలో ఓట్ చోరీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ఓటు దొంగ – గద్దె దిగు అనే నినాదాలతో శుక్రవారం ఆయన ఆధ్వ ర్యంలో సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్‌లో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలపడాలంటే ఒక్కో ఓటు విలువను కాపాడాలని, ఎన్నికల్లో జరుగుతున్న ఓటు చోరీలు దేశ భవిష్యత్తుకు ముప్పు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓటు చోరీని అరికడదాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే శక్తివంతమైన నినాదాలతో ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్య క్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగుల ఎల్లయ్య, నాయకులు మౌలాలి, ఖలందెర్, గౌస్, చెన్నూరు అబ్బాస్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరాయపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన రితేష్ రెడ్డి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ నాయకులు, బద్వేలు నియోజకవర్గ సమన్వయ కర్త రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు సింగరాయపల్లె తెలుగు దేశం పార్టీ నాయకులు కిరణ్ యంబడి ఆధ్వర్యంలో గ్రామం లో మినరల్ వాటర్ ప్లాంట్, గ్రంథాలయం మరియు సోలార్ వీధి దీపాల కు సుమారు 16 లక్షల రూపాయల కు భూమి పూజ చేసారు. రితేష్ రెడ్డి రాకతో గ్రామం లోని ప్రజలు ఆనందం తో ,రెట్టింపు ఉత్సహంతో స్వాగతం పలికారు. ఊరు సరిహద్దు లోకి వచ్చిన రితేష్ రెడ్డి ని టపాసుల తో, ఊరేగింపుతో భూమి పూజ ప్రాంతం వరకు గ్రామం లోని యువకులు,మహిళలు,ప్రజలు తీసుకెళ్లిన అనంతరం రితేష్ రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం యువ నాయకులు రితేష్ రెడ్డి మాట్లాడుతూ " సింగరాయపల్లె లో ఫ్లోరైడ్ సమస్య ఉందని గ్రామస్తులు నా దృష్టి కి తెచ్చిన వెంటనే కలెక్టర్ తో గ్రామంలోని సమస్యలు వివరించడం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్, గ్రంథాలయం మరియు సోలార్ వీధి దీపాల కు దాదాపు 16 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. మున్ముందు గ్రామానికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర్ధ వంతమైన నాయకుణ్ణి ఎన్నుకోవాలని " అన్నారు. వీరారెడ్డి కుటుంబ అభిమాని గుళ్ళకుంట్ల ఓబులేసు కోరిక మేరకు తన కూతురికి నామకరణం చేయమని కోరగా "విజయ లక్ష్మి"గా నామకరణం చేసారు. గ్రామం లోని పలు రకాల సమస్యలను ఒక్కొక్కరు గా రితేష్ రెడ్డి దృష్టి కి యువకులు, మహిళలు, ప్రజలు తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి



త్వరలో పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డైరెక్టర్ సాధన కారి రంతూ, ఉమ్మడి కూటమి అభ్యర్థి రోశాన్న,మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు పట్టాభి రెడ్డి, మండలం లోని అన్ని పంచాయతీ ల తెలుగు దేశం పార్టీ నాయకులు, తంబళ్లపల్లె తడుకు వాగు చైర్మన్ వేంకట రెడ్డి, డీలర్ దాదా హయత్ టిడిపి నాయకులు సత్తార్ తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా, తెలుగు యువత కార్యదర్శి మధు సుధన్ రావు,ఎస్సీ సెల్ అధ్యక్షడు కిరీటి,మార్క్,రాజు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ట్రాక్టర్ ర్యాలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరుతో శుక్రవా రం పట్టణంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వ హించారు. వ్యవసాయ శాఖ, జీఎస్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రాక్టర్ లో ర్యాలీ ముందుగా స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణం నుండి శివాలయం మీదుగా జిన్నా రోడ్డు వరకు తిరిగి మార్కెట్ యార్డు వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ క్రిమి సంహారిక మందులు, తదితర వ్యవసాయ ఉత్పత్తులపైన జీఎస్టీ తగ్గడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానేంద్ర రెడ్డి మరియు జిఎస్టి అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ పట్టణ బిజెపి అధ్యక్షులు వంకధార నరేంద్రరావు ప్రధాన కార్యదర్శిలు చెన్నా మోహన్, ముత్యాల శ్రీశ్రీ గోశాల అధ్యక్షులు శివ నాగిరెడ్డి జనసేన నాయకులు జిలాన్ మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రీసర్వే ప్రక్రియ ప్రారంభం - రైతుకు భూమి భద్రత కొరకు

## రైతుకు న్యాయం - భూమి ఎవరిదో వారికే తెలిసే విధంగా రీసర్వే - తహసీల్దార్ శ్రీవాణి





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభను నిర్వహించి, వల్లూరు గ్రామ పొలాలలో నేటి నుంచి రీసర్వే ప్రక్రియ ప్రారంభించ నున్నట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు, ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎవరి భూమికి ఎప్పుడెప్పుడు రీసర్వే జరుగుతుందన్న విషయమై నోటీసులు ముందుగా ఇవ్వనున్నట్లు తెలిపారు, ప్రతి రైతుకు తమ భూమి పట్ల పూర్తి స్థాయిలో సమాచారం ఉండాలని, ఎలాంటి సందేహాలు లేకుండా స్పష్టత కలగాలని ఈ రీసర్వే చర్యలు చేపడుతున్నామన్నారు, రైతులు అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు, మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ రీసర్వే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోందని, భూముల వివరాలు స్పష్టంగా తెలియడం ద్వారా రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది అని అన్నారు, అలాగే, రైతుల కోసం సొసైటీ బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక మరియు సంవత్సరానికొకసారి చెల్లించే రుణాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు, అవసరమున్న రైతులు వీటిని వినియోగించుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకుడు రామకృష్ణారెడ్డి, రీ సర్వే డిటి పార్వతి, మండల సర్వేయర్ సుబ్బన్న, వీఆర్వో కాజా, సచివాలయ సిబ్బంది, వీఆర్ఏలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపు కారణంగా ట్రాక్టర్ ర్యాలీ

**మైదుకూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వస్తువులు మరియు పరికరములపై జిఎస్టీ 13% నుండి 5% తగ్గింపు కారణంగా శుక్రవారం మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం నుండి శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ వరకు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.కృష్ణమూర్తి, డిటిసి ఓ.హనుమంతు ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కృష్ణమూర్తి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 13% జిఎస్టి నుంచి ప్రస్తుతం 5% జిఎస్టికి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా జీఎస్టీ సీటీఓ జ్ఞానానంద రెడ్డి మాట్లాడుతూ తగ్గిన జిఎస్టి వివరాలను రైతులకు తెలియజేసి రైతులు సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. అదే విధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు.ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జిఎస్టి సీటీఓ జ్ఞానందరెడ్డి, మైదుకూరు నోడల్ ఆఫీసర్ చక్ర నాయక్, మైదుకూరు ఎంపీడీవో కేవి శ్రీధర్ నాయుడు, మండల వ్యవసాయ అధికారి ఈ. బాలగంగాధర్ రెడ్డి, ఉద్యానశాఖ అధికారి సి.రామకృష్ణ, ఎంపీపీ థామస్, సిండికేట్ బ్యాంక్ చైర్మన్ మారుతి , మైదుకూరు మండలం ఎంపీటీసీలు మరియు సర్పంచులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా కుప్పయ్య యాదవ్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామ పంచాయతి బోడిశెట్టి పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు పోలుబోయిన కుప్పయ్య యాదవ్ శుక్రవారం నియామకం పొందారు గత కొన్నేళ్లుగా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు తనకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ లను శుక్రవారం బద్వేల్ లోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు ఎంతో బాధ్యతాయుతంగా సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు బద్వేల్ అభివృద్ధి కోసం బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు కుప్పయ్య యాదవ్ కు బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించడంతో స్వగ్రామం తో పాటు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మాస కళ్యాణ మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు నూతనంగా నిర్వహించబడిన కళ్యాణమండపంలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాస కళ్యాణ మహోత్సవం దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో వైభవంగా జరుగునట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు కళ్యాణం జరుగును ఈ కార్యక్రమానికి భక్తులు పుర ప్రజలు విరివిగా పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. అలాగే ఉభయ దాతలు కూడా పాల్గొనాలని ఆయన కోరారు.